క్లుప్తంగా

కాలభైరవి ఆలయం వద్ద అన్నసమారాధన

పెదవేగి : పెదవేగిలోని కాలభైరవీ అమ్మవారి ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని శని వారం అన్నసమారాధన నిర్వహించారు. పెద వేగితోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయకమిటీ గౌరవాధ్యక్షుడు రాజులపాటి బాపనయ్య, చైర్మన్ తాతా శారద, కమిటీసభ్యులు పొన్నూరు శంకర్ గౌడ్, తాతా నాగేశ్వరరావు, బాలిన శ్రీనివాసరావు, సింహాద్రి ఖాసులు, మరీదు మహేష్, మట్టా సుబ్బారావు, పలివెల సత్యనారాయణ తదితరులు అన్నసమారాధన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నేడు పూళ్లలో పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

భీమడోలు: పూళ్లలోని బావివీధిలోని బావి చెరువు వద్ద రూ.50 లక్షల నిధులతో చేపట్టిన పార్కు అభివృద్ధి పనులకు ఈనెల 7వ తేదీ ఆది వారం ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు శంకుస్థాపన చేస్తామని మండల వైసీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, మం డల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరా వులు శనివారం రాత్రి తెలిపారు. ఈ కార్యక్రమా నికి మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని వారు తెలిపారు.

ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం తూట్లు

పెదవేగి : ఉపాధి హామీ యాత్ర శనివారం రెండో రోజు గోపన్నపాలెం, పెదవేగి, రాట్నాలకుంట, విజయరాయి, నడిపల్లి, రామచంద్రపురం, అయ్యపరాజు గూడెం, గ్రామాల్లో నిర్వహిం చారు. బృందం సభ్యులు ఉపాధి పని ప్రదేశాల్లో కూలీలతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా సంఘ నేతలు మాట్లాడుతూ ఉపాధి హామీ పథ కాన్ని నీరు గార్చేందుకు కేంద్రం 2023–24 యూనియన్ బడ్జెట్ కేటాయింపుల్లో భారీ కోత విధించిందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్య త్తులో ఉపాధి పథకాన్ని పూర్తిగా ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరూ ఖండిం చాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్య దర్శి పి. రామకృష్ణ సహాయ కార్యదర్శి తుమ్మల సత్యనారాయణ జిల్లా కమిటీ సభ్యులు రాజ శేఖర్, దాసు, పాల్గొన్నారు.

సీఎం కప్ విజేత శ్రీగుణ శ్రీకర



ఉంగుటూరు: తిరుపతిలో జరిగిన ఫైనల్ షటిల్ బ్యాడ్మింటన్ సింగిల్స్, డబుల్స్ సీఎం కప్ విజే తగా ఆదిరెడ్డి శ్రీగుణ, శ్రీకర నిలిచారు. అథ్లెటిక్స్ అసోషియన్ జిల్లా కార్య దర్శి ఆదిరెడ్డి సత్యనా రాయణ మనవుడు శ్రీగుణ శ్రీకర. సింగిల్స్‌లో ద్వితీయస్థానంలో, డబుల్స్‌లో ప్రథమస్థానంలో నిలిచాడు. శనివారం శ్రీగుణ శ్రీకరను చేబ్రోలుకు చెందిన పలువురు నాయకులు, క్రీడాకారులు అభినందించారు.

భూసర్వేతో రైతులకు మేలు

ఏలూరు రూరల్ : గ్రామ రెవెన్యూ అధికారులు ఫీల్డ్ లెవల్ వెరిఫికేషన్ ఆఫ్ లాండ్, రికార్డ్స్ (ఎఫ్‌పిఎల్ఆర్) కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని ఏలూరు తహసీల్దార్ బి.సోమ శేఖర్ అన్నారు. శనివారం గ్రామాధికారులు చొదిమెళ్లలో చేపట్టిన ఎఫ్‌పీఓఎల్ఆర్ భూ సర్వే, ఆర్‌బీకే కేంద్రం పనులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సర్వే రైతులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ఇందుకోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికా రులు ఎంతో శ్రమిస్తున్నారని వివరించారు. సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో చేపట్టిన భూముల రీసర్వే ప్రక్రియ భవిష్యత్తులో ఎలాం టి సమస్యలు లేకుండా చూస్తుందనే నమ్మ కాన్ని వెలిబుచ్చారు. దీంతో పాటు దీర్ఘకాలం గా ఉన్న సమస్యలు పరిష్కరించడంతో పాటు రైతులకు పక్కా సరిహద్దులతో పాటు హక్కులు సైతం ఏర్పడతాయన్నారు. రైతులు సైతం అధికారులకు సహకరించి భూమి డాక్యుమెంట్లు చూపాలన్నారు. ఇదే క్రమంలో అధికారులు సైతం భూ యజమానుల నుంచి త్వరితగతిన డాక్యుమెంట్లు రప్పించుకోవాల న్నారు. ఆయన వెంట వీఆర్వో తాడి వరప్ర సాద్, సర్వేయర్ తేజ తదితర సిబ్బంది ఉన్నారు.

న్యాయవాదులకు అవగాహన సదస్సు

ఏలూరు (టూటౌన్) : జాతీయ, రాష్ట్రీయ న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో కేశవానంద భారతి, స్టేట్ ఆఫ్ కేరళ జడ్జిమెంట్ వచ్చి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అవగాహన సదస్సును నిర్వహిం చారు. సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న పర్మినెంట్ లోక్ అదాలత్ ఛైర్‌పర్సన్ ఏ.మేరీ గ్రేస్ కుమారి మాట్లాడుతూ ఆస్తిహక్కు ప్రా. థమిక హక్కుగా ఉండేదని ఈ హక్కును ప్రాథమిక హక్కుల నుంచి తొలగించడం జరి గిందని దీనిని పురస్కరించుకుని చారిత్రాత్మక మైన తీర్పును మననం చేసుకుంటూ దేశ వ్యాప్తంగా ఇటువంటి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సదస్సులో వినియోగదారుల ఫోరం ప్రెసిడెంట్ కోదండ రామ్మూర్తి, ఏలూరు బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ ఎస్ రాముడు మాట్లాడారు. సదస్సులో పలువురు న్యాయవా దులు, ప్యానల్ లాయర్లు, కోర్టు సిబ్బంది, ఎన్జీవోలు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యం



పోలసానిపల్లిలో జీఎస్ఎల్ఆర్ ట్యాంకును ప్రారంభించిన ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు



ఆగడాలలంలో వాలీబాల్ కోర్టును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

భీమడోలు: స్వచ్ఛమైన మంచినీటిని అందించడం ద్వారా ప్రజలు సంపూర్ణ ఆరోగ్యవంతులవుతారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. పోలసాని పల్లి, ఆగడాలలంక గ్రామాల్లో శనివారం ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. పోలసానిపల్లిలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.5లక్షలతో గోదావరి జలాలను అందించే జీఎ స్ఎల్ ట్యాంకుకు ఆయన ప్రారంభించారు. ఆగడాల లంకలో దాత ఆర్థవరం కృష్ణంరాజు ఆర్థిక సాయం తో రూ.7లక్షలతో నిర్మించిన వాలీబాల్ కోర్టును, వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ స్వచ్ఛమైన మంచినీటిని అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. పంచాయతీ పాలకవర్గం సర్పంచ్ షేక్ రహీమాబేగం హసేనా ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు చేసిన కృషి అభినందనీ యమన్నారు. గోదావరి జలాలను గ్రామానికి తెచ్చి గ్రామస్తులు అందించడం చాలా సంతోషదాయకమ న్నారు. పోలసానిపల్లి అభివృద్ధి పథంలో నడిపించేం దుకు పాలకవర్గం మరింత కృషి చేయాలన్నారు. ఆగడాలలంకలో ఆయన మాట్లాడుతూ యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడలు ఎం తగానో దోహద పడతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యువతీ యువకులను క్రీడల్లో రాణించేలా ప్రోత్స హిస్తోందన్నారు. గ్రామస్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని నియోజకవర్గానికి తగిన గుర్తింపు తేవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఎం పీపీ కనమాల రామయ్య, సర్పంచులు షేక్ రహీమా బేగం హసేనా, భలే రాంబాబు, ఏఎంసీ చైర్మన్ ఇం జేటి నీలిమజూనియర్, మండల వైసీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, ఎంపీటీసీ అంబటి దేవీ ప్రసాద్; నియోజకవర్గ జగన్‌సేవాదళ్ కన్వీనర్ తుమ్మగుంట భవానీ రంగ, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, తహసిల్దార్ షంషుద్దీన్, ఇంచార్జి ఎంపీడీ వో డి.సత్యనారాయణ, ఏఈ రామారావు, గ్రామ కార్యదర్శి ఎన్.ఠాగూర్, ప్రజాప్రతినిధులు, నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తోకలపల్లిలో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే



తోకలపల్లిలో సర్వే నిర్వహిస్తున్న బృందం

నిడమర్రు: ఢిల్లీకి చెందిన సిగ్మా రీసెర్చ్ కన్సెల్‌టెన్సీ ఏజెన్సీ సభ్యులు మండలంలో ప్రారంభించిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే శనివారంతో ముగి సినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ కె. భాగ్యశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా బృందం తోకలపల్లిలో 100 కుటుంబాలను సర్వే చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ భాగ్యశ్రీ మాట్లాడుతూ ఇండియన్ ఇన్సిస్ట్యూట్ ఆఫ్ పాపులే షన్ సర్వే ప్రతి 5 ఏళ్లకు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజశ్రీ, విస్తరణ అధికారి ఎం. జగ్గారావు, సర్పంచ్ గణసల కృష్ణకుమారి తదితరులున్నారు.

రైతు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం



దెందులూరులో రైతులతో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రత్యేకాధికారి శశిభూషణ్‌కుమార్

దెందులూరు: దెందులూరులో తడిచిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడుతున్న రాష్ట్ర జలనవ రుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ధాన్యం కొనుగోళ్ల పర్యవేక్షణ ప్రత్యేకాధికారి శశిభూషణ్‌కుమార్ అన్నారు. శనివారం దెందులూరు ధాన్యం కొనుగో ళ్లను పరిశీలించారు. రైతుల సమస్యలను అడిగి తెలు సుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా రైతులు పడుతున్న ఇబ్బం దులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలుసుకున్నారన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయమని, రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేశారన్నారు. మిల్లర్లపై ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా ఉపేక్షించబోమన్నారు. రైతు సమస్య తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తున్నామన్నారు. తడిచి, రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామన్నారు. ధాన్యం అమ్మకాల్లో రైతులకు ఎదు రయ్యే ప్రతి సమస్యను పరిష్కరిస్తామనా శశిభూ షణ్ కుమార్ రైతులకు చెప్పారు. జిల్లా జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం సేకరణకు 50 లక్షల గోనెసంచులు అవసరం కాగా, ఇప్పటి వరకు 42 లక్షలు సంచులు అందుబాటులో ఉంచామన్నారు. శనివారం ఒక్కరోజే 60 వేల గోనె సంచులు అందించామన్నారు. ఆర్‌బీకే పరిధిలో ధాన్యం సేకరణ లక్ష్యం పూర్తయిందంటున్నారని, రవాణా సమస్యను రైతులు వివరించారు. ఈ సమ స్యలపై ప్రత్యేకాధికారి శశిభూషణ్ కుమార్ వెంటనే స్పందిస్తూ అక్కడికక్కడే ధాన్యం సేకరణ లక్ష్యాన్ని సవరణ చేయాలని, అధికారులను ఆదేశించడంతో వెంటనే అధికారులు ఆన్‌లైన్‌లో ధాన్యం సేకరణ లక్ష్యాన్ని సవరణ చేశారు. వెనువెంటనే ధాన్యాన్ని కొనుగోలు ప్రక్రియను ఆర్‌బీకే ప్రారంభించింది. శశి భూషణ్ కుమార్ వెంట వ్యవసాయ శాఖ జేడీ వై.రా మకృష్ణ, ఆర్‌డీఓ పెంచలకిషోర్, ఏడీఏ సుబ్బారావు, జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి రాజు, తహశీల్దార్ ఎన్‌వీ నాంచారయ్య, కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్లు కొలుసు గణపతిరావు, కొమ్మిన రాము, నల్లూరి వెం కట్రామయ్య (బాబి), రైతులున్నారు.

విద్యుత్ సమస్య పరిష్కరించాలి



విద్యుత్ సమస్యపై ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరికి వినతిపత్రం అందించిన కొల్లేరు నాయకులు

దెందులూరు: కొల్లేరులో లోఓల్టేజీ సమస్య పరిష్కా రానికి నూతన ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేయాలని వైఎస్సార్ సీపీ నాయకులు ముంగర సం జీవ్ కుమార్, జయమంగళ రామారావు, కొల్లేరు పెద్దలు, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరిని కోరారు. శనివారం దెందులూరు ఎమ్మెల్యే కార్యా లయంలో కలిసి విద్యుత్ సమస్య ఉన్న గ్రామం, అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్ల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, వెంటనే కొల్లేరు అభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతులకు తొలిప్రాధాన్యతని స్తామని, విద్యుత్ సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు.

అసాంఘిక కార్యకలాపాలు ఉపేక్షించం



గణపవరం పోలీస్‌స్టేషన్ రికార్డులు తనిఖీ చేస్తున్న ఎస్పీ రవిప్రకాష్

గణపవరం: జిల్లాలో శాంతిభద్రతల విషయంలో రాజీపడే సమస్యలేదని, అసాంఘిక కార్యకలాపా లను సహించబోమని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ రవిప్రకాష్ అన్నారు. శనివారం ఆయన ఇటీవల ఏలూరు జిల్లా నుంచి పశ్చిమగోదావరి జిల్లాలో విలీ నమైన గణపవరం పోలీస్‌స్టేషన్‌ను తొలిసారిగా సం దర్శించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. స్టేషన్ రికార్డులను పరిశీ లించి సంతృప్తి వ్యక్తం చేశారు. కేసులు, సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. పశ్చిమగోదావ రిలో విలీనమైన గణపవరం ప్రాంతాన్ని తొలిసారిగా సందర్శించినట్లు ఎస్పీ తెలిపారు. మండలంలో శాం తిభద్రతలు, గణపవరం, పిప్పర సెంటర్లలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటా మన్నారు. మండలంలో పేకాట, కోడిపందేలు నిర్వ హిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. భీమవరం డీఎస్పీ శ్రీనాథ్, తాడేపల్లిగూడెం సీఐ నాగరాజు గణపవరం స్టేషన్‌ను సందర్శిం చారు. గణపవరం ఎస్సై వేముల వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ పథకాల అమలు

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- బావాయిపాలెంలో మూడవరోజు గడపగడపకు



బావాయిపాలెంలో వృద్ధురాలికి అందిన పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

నిడమర్రు: కుల మతాలకు అతీతంగా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తూ రాష్ట్రంలో పరిపాలన అం దించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. బావాయిపాలెంలో ప్రారంభించిన గడప గడపకు మన ప్రభుత్వం, జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాలు శనివారంతో ముగిసాయి. ఈ సంద ర్భంగా ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ పథకాల లబ్ధి మధ్యవర్తులు ఎవ్వరి ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతున్నాయన్నారు. అర్హత ఉండి దరఖాస్తు చేసుకున్న ఉన్న ప్రతీ ఒక్కరికీ పథకాలు అందిస్తున్నా మన్నారు. గడపగడపకు వెళ్లి జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్లను ఎమ్మెల్యే స్వయంగా అతికించారు. ప్రజలు చెప్పిన సమస్యలు తక్షణం పరిష్కరించేలా గ్రామ సచివాలయ సిబ్బందికి సూచనలు జారీ చేసారు. వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి పరిపాలనకు ప్రజలు ఓటు ద్వారా మద్దతు తెలిపాలని కోరారు. ముందుగా గ్రామంలోకి వచ్చిన ఎమ్మెల్యే వాసుబాబుకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కోడే కాశి, ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, మండల కన్వీనర్ సం కు సత్యకుమార్, సర్పంచ్‌లు ముత్యాల పద్మావతి బాలాజీ, పొట్నూరి ఉమా, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి సుబ్బారావు, గ్రామపార్టీ అధ్యక్షుడు నాగిశెట్టి సుబ్బయ్య, రైతు విభాగం మండల అధ్యక్షుడు గొట్టుముక్కల విశ్వనాథరాజు, మాజీ ఎంపీటీసీ బొబ్బిలి వెంకటేశ్వరరావు, ఏఎంసీ డైరెక్టర్ పుప్పాల శ్రీనివాసరావు, ఆర్‌బీకే చైర్మన్ దారబత్తుల సత్రయ్య, నేతలు వడ్డి పెదకాపు, బొబ్బిలి సోమేశ్వర రావు, సంకు పద్మాకర్ , ముత్యాల విజయ్, వాసా రాజు, బొబ్బిలి కిషోర్, ముత్యాల భాస్కర్‌రావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీల చాబర్ అధ్యక్షుడు పుప్పాల మేరీ, దూసనపూడి సత్యనారాయణ, వైస్ సర్పంచ్ ధనుకొండ బుజ్జి తదితరులున్నారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి



వల్లూరులో ఆర్‌బీకే వద్ద రైతులతో మాట్లాడుతున్న జేసీ రామసుందర్ రెడ్డి

గణపవరం: ప్రస్తుత వాతావరణ పరిస్థితులు దృ ష్టిలో పెట్టుకుని ధాన్యం కొనుగోలు వేగం వేగవం తం చేయాలని పశ్చిమగోదావరి జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్.రామసుందర్‌రెడ్డి అధికారులను ఆదే శించారు. ఆదివారం ఆయన గణపవరం మం డలం వల్లూరు ఆర్‌బీకే కేంద్రాన్ని సందర్శించి, ధాన్యం కొనుగోలు తీరుతెన్నులను పరిశీలిం చారు. ఇంతవరకు ఎంత ధాన్యం కొన్నదీ ఆరా తీశారు. రిజిష్టర్లు, తేమ శాతం కొలిచే యంత్రం, కాటా, గోదాములను తనిఖీ చేశారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. రైసుమిల్లుల నుంచి ఏస మస్య ఎదురైనా వెంటనే అధికారులు స్పందించి, తగు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ పమ్మిలక్ష్మి ని, వ్యవసాయ అధికారి యర్రంశెట్టి ప్రసాద్‌ను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని రైస్‌మిల్లులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదే శించారు. రైతుల వద్ద నుంచి ప్రభుత్వం నేరుగా ధాన్యం కొనుగోలు చేస్తున్నందున రైతులు ఎవ్వరూ మిల్లుల వద్దకు, దళారుల వద్దకు వెళ్లన వసరం లేదని తెలిపారు. రైతులకు ఏసమస్య వచ్చినా వెటనే రైతుభరోసా కేంద్రం అధికారి, తహసీల్దార్, వ్యవసాయాధికారి దృష్టికి తీసుకె ళ్లాలని రైతులకు సూచించారు. ధాన్యం రవాణాకు గోనె సంచులు, లారీలు అవసరమైన మేరకు అం దుబాటులో ఉంచామన్నారు. అల్పపీడనం కార ణంగా రానున్న రెండు మూడురోజులలో భారీవ ర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్డు పక్కన ధాన్యం ఆరబెట్టుకుంటున్న రైతుల వద్దకు వెళ్లి వారి సమ స్యలను అడిగారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల ద్వారా అవకాశం ఉన్నందున రైతులు తమ ధాన్యం త్వరగా ఆరబెట్టుకుని ఆర్‌బీకేలకు అందిం చాలని సూచించారు. ఈయన వెంట ఎంపీడీవో జ్యోతిర్మయి, ఆర్‌బీకే సిబ్బంది, స్థానిక అధికా రులు ఉన్నారు.

ఉదయం ఎండ.. మధ్యాహ్నం వాన



గణపవరంలో ఆరబెట్టిన ధాన్యాన్ని రాసిగా చేస్తున్న రైతులు



గాలాయగూడెంలో అకాలవర్షానికి తడిసిన మొక్కజొన్న

గణపవరం: వరుణుడు రైతులపై పగపట్టినట్టు ఎప్పుడు వాన వస్తుందో తెలియకుండా రోజుకు రెం డు మూడు సార్లు వర్షం కురుస్తోంది. దీంతో రైతులు ముప్పుతిప్పలు పడుతున్నారు. రబీ మాసూళ్ల ప్రారంభించగానే పదిరోజులుగా వర్షం విడవకుండా కురుస్తూనే ఉంది. ఐదారు రోజులుగా మధ్యాహ్నం వర్షం కురుస్తూ రైతులను ఉరుకులు పెట్టిస్తోంది. ఉదయం నుంచి విపరీతమైన ఎండ, ఉక్కబోత ఉం డటంతో రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకుంటున్నారు. మధ్యాహ్నం ఎండ విపరీతంగా ఉందని, రైతులు ఇళ్లకు వెళ్లి కాసేపు సేదతీరుతున్న సమయంలో ఉన్నట్టుండి ఒక్కసారిగా మబ్బులు కమ్మి, చల్లని గాలులు వీస్తూ పది నిమిషాలకే వాన దంచి కొడుతోంది. దీనితో ఎండబెట్టిన ధాన్యాన్ని సంరక్షిం చుకోవడానికి వ్యవధి లేక చాలాచోట్ల తడిసి పోతోం ది. శుక్రవారం మధ్యాహ్నం విపరీతమైన ఎండ కాయగా, ఉన్నట్టుండి ఒక్కసారిగా భారీ వర్షం కురి సింది. ఒకపక్క ఎండకాస్తూనే భారీ వర్షం కురవడం విశేషం. దీనితో ఎక్కడికక్కడ ఆరబెట్టిన ధాన్యం ఒబ్బిడి చేసుకునేందుకు రైతులు నానాపాట్లు పడ్డారు. ఎండబెట్టిన ధాన్యం రాశులుచేసి టార్పా లిన్లు, బరకాలు కప్పి తడవకుండా సంరక్షించుకు న్నారు. కొన్ని చోట్ల ధాన్యం వర్షానికి తడిసి ముద్దయింది. నాలుగైదు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో రైతులు మరింత ఆందోళనకు గురవుతున్నారు.

వర్షానికి తడిసిన మొక్కజొన్న

దెందులూరు: మండలంలో శనివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి కొన్ని గ్రామాల్లో ధాన్యం, కొన్ని గ్రామాల్లో మొక్కజొన్న తడిచాయి. మధ్యాహ్నం వరకు భరించలేని ఎండ ఉన్నప్పటికీ సాయంత్రం 3 గంటల నుంచి వాతావరణం మారి వెంటనే గంటన్నర సమయం వర్షం కురిసింది. ఆరు గాలం శ్రమించి ప్రతిఫలం చేతికి వచ్చే సమయానికి వర్షం రూపంలో తమకు నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

8 నుంచి వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం

పెదపాడు: ఈనెల 8 నుంచి విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు పెదపాడు గ్రంథాలయ అధికారి తెలిపారు. విద్యార్థి ప్రాథమిక దశ నుంచి గ్రంథాలయ సందర్శన అలవాటు చేసేం దుకు ఎన్నో వినూత్న కార్యక్రమాలు మే 8 నుంచి జూన్ 11 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యా ర్థులు తమ పేర్లను నమోదు చేయించుకోవాలని పెదపాడు గ్రంథాలయ అధికారి తెలిపారు.

వేసవి విజ్ఞాన శిబిరాలు ప్రారంభం

దెందులూరు: పోతునూరు గ్రంథాలయంలో రాష్ట్ర పౌర గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరాన్ని పోతునూరు సర్పంచ్ బోదుల స్వరూప్, గ్రంథాలయ అధికారి డీ.జాన్‌బాబు ఆధ్వర్యంలో ప్రారంభించారు. గ్రంథాలయ అధికారి జాన్‌బాబు మాట్లాడుతూ వేసవి శిబిరంలో పుస్తక సమీక్షలు, కథలు వినటం, పుస్తక పఠనం, చిత్రలేఖనం, కథలు చెప్పడం, పేపర్ ఆర్ట్స్, థియేటర్ ఆర్ట్ వంటి సృజ నాత్మక కార్యక్రమాలు ప్రతి రోజూ ఉదయం 8 నుం చి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ నెల 8 నుంచి 11వ తేదీ వరకు నిర్వహిస్తామన్నారు.

'పది' ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

పెదపాడు: పదో తరగతి ఫలితాలు శనివారం విడుద లయ్యాయి. ఈ పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ప్రతిభచాటారు. మండలంలో పది ఫలితాల్లో 70.10 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పెదపాడు జెడ్పీటీసీ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు వెల్లడించారు. ప్రైవేటు పాఠ శాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత సాధిం చారని చెప్పారు. పెదపాడు మండలంలో 903 మంది పదో తరగతి పరీక్షలకు హాజరు కాగా 633 మంది పాసయ్యారని చెప్పారు. పదిలో ఉత్తీర్ణులు కాని వారికి మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సప్లిమెంటరీ పరీక్ష లకు ప్రత్యేక శిక్షణ ఇస్తామని ఎంఈఓ సబ్బితి నర్సింహ మూర్తి తెలిపారు.

గణపవరంలో 59 శాతం ఉత్తీర్ణత

గణపవరం: పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో గణప వరం మండలం 59 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో పుచ్చల శేషు తెలిపారు. గణపవరం, నిడమర్రు మండ లాల్లో జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో 85.7 శాతం ఉత్తీర్ణతతో నిడమర్రు మండలం ఛానమిల్లి హైస్కూలు మొదటి స్థానం , 85 శాతం ఉత్తీర్ణతతో నిడమర్రు హైస్కూలు రెండో స్థానం లో నిలిచాయన్నారు. గణపవరం మండలం నుంచి మొత్తం 714 మంది విద్యార్థులు పబ్లిక్ పరీక్షకు హాజరుకాగా వీరిలో 423 మంది ఉత్తీర్ణులైనట్లు ఎంఈవో తెలిపారు. వీరిలో జెడ్పీ పాఠశాలల విద్యార్థులు 238 మంది, ప్రైవేటు పాఠశా లల విద్యార్థులు 185 మంది ఉన్నారని వివరించారు.

ఉత్తీర్ణత 45.71శాతం

భీమడోలు: పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో భీమడోలు మండలంలో 45.71శాతం విద్యార్థులు ఉత్తీర్ణతను సాధిం చారు. శనివారం విడుదల చేసిన టెన్త్ పరీక్షా ఫలితాల్లో బాలికలపై చేయిగా నిలిచారు. ఆగడాలలంక ఓరియంటల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 75శాతం ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. మండలంలోని ఏడు ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థుల ఉత్తీర్ణత శాతాలను ఎంఈవో డి.సాంబశివరావు శనివారం ప్రకటించారు. భీమడోలు ఉన్నత పాఠశాలలో 168 మందికి 71 మంది, గుండుగొ లను జెడ్పీ ఉన్నత పాఠశాలలో 148 మందికి 69 మంది ఉత్తీర్ణులయ్యారు. పూళ్లలో 108 మందికి 47మంది, ఆగడా లలంక ఓరియంటల్ పాఠశాలలోని 32 మందికి 24 మంది, ఎంఎంపురం ఉన్నత పాఠశాలలోని 33 మందికి నలుగురు ఉత్తీర్ణత సాధించారు. కురెళ్లగూడెంలో 10 మందిలో నలు గురు, పోలసానిపల్లి గురుకుల పాఠశాలకు చెందిన 87 మందిలో 52 మంది ఉత్తీర్ణత సాధించారు.

నిడమర్రు మండలం 66 శాతం

నిడమర్రు: పదో తరగతి పబ్లిక్ పరీక్షలు–2013 ఫలితాల్లో నిడమర్రు మండలంలో 66 శాతం మంది విద్యార్థులు ఉత్తీ ర్ణత సాధించినట్లు ఎంఈవో పుచ్చల శేషు తెలిపారు. 353 మంది పరీక్షలకు హాజరవ్వగా 232 మంది విద్యార్థులు ఉత్తీ ర్ణులయ్యారు.

11 ఉన్నత పాఠశాలల్లో 42 శాతం ఉత్తీర్ణత

దెందులూరు: మండలంలో 11 ఉన్నత పాఠశాలల్లో 42 శాతం పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాశాఖాధికారి సీహెచ్ బుద్ధావ్యాస్ తెలిపారు. మండలంలో మొత్తం 615 మంది విద్యార్థులకు 605 మం ది పరీక్షలకు హాజరయ్యారు.

పెదవేగి మండలంలో 56.78 శాతం

పెదవేగి : పెదవేగి మండలంలో శనివారం విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండల వ్యాప్తంగా 56.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని 18 పాఠశాలల్లోని 875 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో 481 మంది ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాశాకాధికారి చళ్ళగొళ్ల బుద్ధవాస్ తెలియజేశారు.